

తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శనివారం 27 ఏప్రిల్ 2024
పేజీలు 8


# ఇంటర్ లో సత్తా చాటిన తైక్వాండో విద్యార్థి



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** నిజామాబాద్ జిల్లాకు చెందిన బాధవత్ సాయి ప్రసన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసీలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు కె. మనోజ్ కుమార్ మా తైక్వాండో విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ని వారు నిజామాబాదు తైక్వాండో అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్ సుభాష్ రెడ్డి, జైపాల్, ప్రదీప్, నాగేందర్, నేహా పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం కాంగ్రెస్ నాయకులు



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 26 :** మండల కేంద్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో పార్లమెంట్ ఎన్నికలలో మెజారిటీ సాధించుట గురించి మరియు బూత్ లెవెల్ కమిటీల గురించి ఎన్నికల కమిటీ గురించి గ్రామ సమస్యల పైన చర్చించుట జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ... పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ని మన ఏర్గట్ల గ్రామములో మరియు మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల మెజారిటీ మిగతా 2లో..

# స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

## రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10 మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ





కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందుపర్చకపోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు. నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్ కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం.డీ.షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితావాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి.మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# క్రీడ అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తా..

## నిజామాబాద్ అంటేనే క్రీడాకారుల గడ్డ.. ..ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి,

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** నేను బ్లాక్ బెల్ట్ క్రీడాకారుడినని, క్రీడల కోసం. ఎంపీ ఎలక్షన్ తరువాత నిధులు కేటాయించి నిజామాబాద్ అంటేనే స్పోర్ట్స్ కు అడ్డ గా చేసుకుందామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కి మద్దతుగా నగరంలోని ఆర్మూర్ రోడ్ లోని రిలయన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డికి క్రీడలపై ఎంతో ఆసక్తి ఉందని క్రీడల కోసం నిధులు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిజామాబాద్ లో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు క్రీడాకారులు ఉన్నారని, జాతీయ స్థాయికి ఎదిగినప్పటికీ నిజామాబాద్ లో వారికి ప్రాక్టీస్ కోసం స్టేడియం లేకపోవడం, బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా స్టేడియం ఏర్పాటు చేస్తామని అన్నారు. పాత కలెక్టరేట్ మైదానంలో కళ భవనం స్థలంలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జీవన్ రెడ్డి లాంటి గొప్ప శక్తి గెలిస్తే క్రీడల కోసం నిధులు తేవడం లో ముందుంటారన్నారు. ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ అంటేనే క్రీడాకారుల గడ్డ అని, ఇక్కడి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారని, క్రీడాకారుల కోసం క్రీడా ప్రాంగణాలు గానీ, ప్రాక్టీస్ కోసం స్టేడియం లేకపోవడం నా దృష్టికి వచ్చిందని మిగతా 2లో..

# నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డిని భారీ మెజారితో గెలిపించగలరు

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 37వ డివిజన్ మైసమ్మ మందిరం



కెనాల్ కట్ట వద్ద నుంచి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు బిగాల శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... టిఆర్ఎస్ ఎంపీ బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాముడు కోసం లక్ష్మణుడి లా గణేష్ బి గాల నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు ఢిల్లీలో ప్రశ్నించే గొంతును గెలిపించుకోవడమే లక్ష్యమని భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అభివృద్ధి అంటే కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో 50 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించిన ఘనత మాదే అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు, రైతులకు నీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని పది రోజులు కాకముందే కరెంటు కట్, పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీలను అట్టకెక్కిచ్చిందని అన్నారు. ఏం చేయాలన్నా టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని మిగతా 2లో..

## 3వ జూనియర్ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** 18న మెదక్ జిల్లా మనోహరాబాద్ క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపిక లో జిల్లా క్రీడాకారులు బాలుర విభాగంలో ఎఫ్ ఎస్ .సిద్ధార్థ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), ఏ తిరుపతి (మాదాపూర్), బాలికల విభాగంలో ఎస్. సౌమ్య రాణి (పందిమడుగు), జె. వైశాలి (అక్లూర్ భీంగల్), జి.సాత్విక, జి శ్రావిక,టి నేహా శ్రీ (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), ఎన్ వైశాలి (సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆర్మూర్) లు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఈనెల 28 నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో జరగనున్న 3వ జూనియర్ సౌత్ జోన్ జాతీయ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికై ఈరోజు జిల్లా నుండి బయలుదేరుతున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర జట్టుకు జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోప్పరి వినోద్, సత్యశోధక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బి సంతోష్ లు పాల్గొన్నారు.

# అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ

**నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** : నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ఎలిస్ వజ్ ఆర్ ర్యాండమైజేషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు



నిర్వహించడం జరిగిందని, మే 1, 2 వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## క్రీడ అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తా..

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నికల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిజామాబాద్ నడి ఒడ్డున స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరెన్నో పథకాల సాధిస్తారని ఇక్కడి నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఎండల సౌందర్య, గూగుల్ సౌమ్య, నిఖత్ జరీనా లు నిదర్శనం అన్నారు. క్రీడ అభివృద్ధి కి నా వంతు తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఎంపీగా అరవింద, కవిత క్రీడాకారులకు స్టేడియం కట్టించడంలో విఫలమయ్యారని అన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ నరాల రత్నాకర్ మాట్లాడుతూ.. పాత కలెక్టరేట్ మైదానంలో కళ. భవనం స్థానంలో ఇంటిగ్రేటెడ్ స్టేడియం కట్టాలని ఆలోచన చేస్తున్నామని, ఎలక్షన్ తరువాత మీ నుంచి నిధుల ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అరు ఎకరాలలో స్థలం ఉన్నదని దాని అభివృద్ధి కోసం కృషి చేయలని కోరారు.ఈ సందర్భంగా నిఖత్ జరీనా తండ్రి జామిల్, , నాగరాజులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గడుగు గంగాధర్, కేశ వేణు, భక్తవాత్సలామ్,ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎ. లింగయ్యజనరల్ సెక్రెటరీ బొబ్బిలి నర్సన్న,క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,భక్తవత్సలం, జావిద్ అక్రమ్, ప్రవీణ్ రెడ్డి, గదరి సంజీవరెడ్డి ,, సెపక్ తక్రా ప్రెసిడెంట్ కేశవ వేణు, రెజ్లింగ్ సెక్రటరీ సురేష్, తైక్వాండో జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్, , వివిధ క్రీడల సంఘాల ప్రతినిధులు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం కాంగ్రెస్ నాయకులు

(మొదటిపేజీ తరువాయి..)

కంటే రెండింతల మెజారిటీ సాదించటానికి కలిసి కట్టుగా ప్రచారం చేద్దామని, అందరం ఐక్యంగా ఉంటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు హమాలు చెయ్యుట గురించి రాబోవు ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. మన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకవెళ్లి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకం కలిగే విధముగా ముందుకు పోదామని అన్నారు. రేపు సాయంత్రం ఏర్గట్ల బస్టాండ్ స్థూపం వద్ద జరిగే జీవన్ రెడ్డి కార్నర్ మీటింగ్ అత్యధిక%శీ%గా పాల్గొని విజవంతం అందరం కలిసి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డిని భారీ మెజారితో గెలిపించగలరు

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ని చూడాలని ప్రజలు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్,డివిజన్ అధ్యక్షులు ప్యాట సంతోష్,ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్, సత్యప్రకాశ్, నరేష్ యాదవ్, డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి

### విద్యార్థులకు పిలుపునిచ్చిన ఎన్ఎస్ యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** నగరంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బయట లిమొహబ్బత్ కి దుకాణ్‌లి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను వారికి తెలియజేసి వారిని రిజిస్టర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వేణు రాజ్ గారు విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని, కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీలకే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగిత రేటు తారస్థాయికి చేరుతుందని పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత మరియు చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోడీ దేశానికి చేసిందేమీ లేదని కేవలం ప్రజల మధ్య మతాల చిచ్చుపెట్టి యువతను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర



మతాల పైకి ఉసిగొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం లో లాగా ఐఐటీలు ఐఐఎం లు ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత మరియు నిరుద్యోగులు మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వంశీ, శివ, రాజేష్, నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నిజామాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**నిజామాబాద్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరమర్శించారు అర్ధరాత్రి బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలానికచెందిన ఓ కుటుంబం36 మంది తో డీసీఎం వాహనంలో వర్ని మండలం బడాపాడు దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ రూరల్ మండలం కొత్త పెట్ క్రాస్ రోడ్డు వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా 15 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఏరియా హాస్పిటల్ తో పాటు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .చికిత్స పొందుతున్న వారిని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పరామర్శించి , బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టు మార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ లో మాట్లాడినారు.చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి.ప్రభుత్వం స్పందించి చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల అన్నారు..

## పండ్ల వ్యాపారులకు అడ్డాగా మారిన , పాత బస్టాండ్. బస్టాండ్ ను దర్జాగా వాడుకుంటున్న వ్యాపారులు.



**బోదన్ ఎప్రెల్ 26(ప్రజా జ్యోతి ) :** బోధన్ పట్టణంలోని పాత బస్టాంట్ ప్రాతంలొ లక్షలు వేచించి పండ్ల వ్యపరుల కొసం ఒక్క ఫాపింగ్ కాంప్లెస్ ను నిర్మిచారు నిర్మిచిన పాపులలొ తామ వ్యపరం చెసుకొవలని పండ్ల వ్యపరులకు పాపులు కుడ కెటాయించారు కాని పండ్ల వ్యపరులు మత్రం మెదటిలానే పాత బస్టాండ్ స్దాలంలొనే తామ వ్యపరం నిర్వహించుకుంటున్నరు దింతో ప్రయనికులకు కష్టలు తప్పడం లేదు బస్సులకొసం ఎండలొనే నిలబడల్సి వస్తుదాని ప్రయనికులు ఆవేదన వ్యత్తం చెస్తున్నరు , ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. మళ్ళీ పాత బస్టాండ్ ఆక్రమణ కు గురవుతోంది. పండగ లా సాకుతో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు గతం లాగే తిష్ట వేశాయి. బస్టాండ్ ను సైతం వాడుకుంటున్నారు. కుల్లిన పండ్లు, తర్బుజాలు , డబ్బాల కోసం వినియోగిస్తున్నారు వ్యాపారులు.కాని ఆటు ఆదికరులు స్పందిచి వారికి గెటయించిన ఫాపులలొ మత్రమె వ్యపరం చెసుకొనేవిదంగా చుడలని ప్రయనికులు కొరుతున్నరు.

## బిజెపి MP కి మద్దతుగా బోదన్ మండలంలో ప్రకష్ రెడ్డి ప్రచారం



**బోధన్ ఎప్రెల్ 26(ప్రజా జ్యోతి ) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లొ భాగంగా బిజెపి MP అభ్యర్థి ధర్మపురి అర్వింద్ మద్ధతు గా బోధన్ నియోజకవర్గంలోని హంగర్గ గ్రామంలో ప్రచారం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రర్ మోడీ ని మూడోసారి ప్రధాని చేయలని ప్రజలు ఈసారి ధర్మపురి అర్వింద్ గారిని భారీ మెజారిటీతో పార్లమెంట్ కు పంపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు వారి వెంట వారి వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ మండల అధ్యక్షులు మనోహర్, బూత్ అధ్యక్షులు సుధాకర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన మోడల్ ఎంసెట్ లో జిల్లా మొదటి స్థానంలో నిలిచిన నారాయణ కళాశాల విద్యార్థి



**నిజామాబాదు ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:** ఏప్రిల్ 21వ తేదీన నిజమాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించినటువంటి మోడల్ ఎంసెట్ లో నిజామాబాద్ జిల్లా నారాయణ కళాశాల విద్యార్థి మరి హర్ష 160 మార్కులకు గాను 105 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేయగా డి ఐ ఈవో రవికుమార్ చేతుల మీదుగా నారాయణ కళాశాల విద్యార్థి మరి హర్ష మొదటి బహుమతి అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్, జిల్లా కార్యదర్శి రఘురాం, కళాశాల ఏవో మేదరి శేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ లో రాణించడం అభినందనీయం

*- ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బిక్షపతి*



**సిరికొండ, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలలో పాల్గొని ప్రతిభను, సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ లో రాణించడం అభినందనీయమని ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. బిక్షపతి అన్నారు. ఈ అభ్యాస్ అకాడమీ, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (సాట్ ) -2023 ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. పాఠశాలకు చెందిన జి.దీక్షిత్, సి.హెచ్. కృతిక, జి. అద్వైత్ రెడ్డి, యం. విష్ణు, సి. హెచ్. రిషిత్ లకు సి. ఐ. ప్రత్యేక జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. బిక్షపతి మాట్లాడుతూ ఒలింపియాడ్ లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల సంపూర్ణ వికాసానికి దోహదపడతాయని, విషయ పరిజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జి,సామాజిక, సాంకేతిక అవగాహనతోనే రాణించుట సాధ్యమని, నేటి పోటీ ప్రపంచంలో చదువు,సాంకేతిక నైపుణ్యత విద్యార్థుల విజయాలకు సోపానాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, గొప్ప లక్ష్యంతో చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, గంగారెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన శివాలయంలో 19వ అఖండ శివనామ సప్తాహ

**బోధన్ ,ఎప్రెల్ 26(ప్రజా జ్యోతి ) :** వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణ శివాలయంలో 19వ అఖండ శివనామ సప్తాహ శుక్రవారం 7వ రోజుకు చేరింది. వీరశైవ పవిత్ర గ్రంథం అయిన పరమరహాస్య పారాయణ పఠనమును జరగగా లిశ్రీశ్రీశ్రీ 108 షరస్థల బ్రహ్మ సిద్ధ దయాల్ శివాచార్య స్వామీజీ, బెట్ మొగ్రా పీఠాధిపతులులి విచ్చేసి శివనామ సప్తహ గురించి ప్రవచించడం జరిగింది. ఈ సృష్టిలో సకల జీవరాశులలో మానవజన్మ దైవంతో సమానమని, దేవుని యొక్క ప్రతిరూపాలు మనుషులని, సృష్టిలో మిగతా జీవరాశుల యొక్క జీవన విధానానికి మనిషి యొక్క జీవన విధానానికి వ్యత్యాసం ఉందని, జీవరాశికి లేనిది మనిషికి ఉన్నది జ్ఞానమని ఆ జ్ఞానాన్ని సమపార్థనతో మలచి పరులకు ఉపకారం చేసే విధంగా ఉండాలనీ, మానవ జన్మకు సార్థకత ఉంటుందని అన్నారు. వీరశైవ సమాజం లో ఈ మానవ జన్మ గురించి, వీరశైవుడు ఆచరించాల్సిన విధి విధానం గురించి పరామ రహస్య



పారాయణ గ్రంథంలో రాసి ఉందని అందుకే ఈ శివనామ సప్తాలో పరమ రహస్య పారాయణం అనేది నిర్వహిస్తారని అన్నారు. స్వామివారికి సిద్ధి లింగప్ప స్వామి పురాణే దిలీప్ కుమార్ దంపతులచే పాదపూజ, మంగళ హారతినిచ్చి, అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వీరశైవ సమాజ్ ప్రతినిధులు అజయ్ వడియార్, పురాణే అజయ్ కుమార్ శంకరప్ప, నరసింగ్ అప్ప, విట్టలప్ప, సుంకిని శివ, శివకుమార్, షట్కర్ శివ, రవి పటేల్, గణపతి అప్ప, నాగనాథ్ పటేల్ తదితరులు ప్రముఖులు ప్రతినిధులు, వీరశైవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి

*DIEO రవి కుమార్*



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:** విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన లినిజామాబాద్ జిల్లా DIEO రవి కుమార్లి అన్నారు. 21 వ తేది నాడు ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్ష లో ఈ పరీక్షలలో ప్రతిభను కనుబరించినటువంటి విద్యార్థులకు ఈరోజు నిజామాబాద్ DIEO కార్యక్రమంలో DIEO రవి కుమార్ చేతుల మిదాగా బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో AISF నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం నాయకుడు నవిన్,AIYF నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్ మరియు విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైల్ శిక్ష

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 26** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఖదీర్ ఇద్దరికీ జైల్ శిక్ష విధించినట్లు మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపిన గుత్పా తండాకు చెందిన ఇస్లవత్ నరేష్,మాణిక్ భండారు గ్రామానికీ చెందిన మాగ్గిడి ప్రకాష్ లకు రెండు రోజుల జైల్ శిక్ష విధించారని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.




## యూనివర్సిటీలో ఘనంగా NSUI 54వ ఆవిర్భావ దినోత్సవ ముగింపు సభ




**తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో NSUI విద్యార్థి సంఘం యొక్క 54 వ ఆవిర్భావ దినోత్సవనీ పురస్కరించుకొని యూనివర్సిటీలో క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ కళాశాల సెమినార్ హల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి సార్ గారు మాట్లాడుతూ విద్యార్థుల వికాసానికి చదువుతోపాటు సమాజంలో ఉన్న అంశాల పైన కూడా అవగాహన ఉండాలని ఆయన అనడం జరిగింది అదేవిధంగా యూనివర్సిటీలలో విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి ఈ క్రీడా పోటీలు తోడ్పడతాయని ఆయన అనడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన యూనివర్సిటీ పూర్వ విద్యార్థి , ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ చైర్మన్ పస్కా నర్సయ్య గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఒక వ్యక్తి సమాజాన్ని దగ్గర నుండి పరిశీలించాలని చదువుతూ సమాజాన్ని మార్చే ప్రక్రియలు ఉద్యమాలు కీలకమని రాజ్యాంగ రక్షణలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని మతతత్వ ఆలోచనలను అంతం చేయాలని లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన అనడం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులైన యూనివర్సిటీ NSUI అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్యా రంగ సమస్యల పరిష్కారానికి NSUI విద్యార్థి సంఘం ముందు ఉంటుందని అదేవిధంగా విద్యార్థి జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలంటే విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాలను ప్రోత్సహించాలని మరియు నిరంతరం యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా మా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకృష్ణ గారు TUTA అధ్యక్షులు డా పున్నయ్య గారు యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల అధ్యక్షులు డా దత్తహరి గారు Asst Prof శ్రీనివాస్ సారు గారు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ BR నేత గారు మరియు యూనివర్సిటీ NSUI కమిటీ నాయకులు సాగర్ నాయక్ రాజేందర్, మహేష్, శ్రీకాంత్, మంద నవీన్,కుశ కుమార్,రాజు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ అన్యువల్ డే సెలబ్రేషన్స్





మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 26

మాక్లూర్ మండలం చిక్లీ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ ఆన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ నెలలో ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు అలరించారు.ఈ సందర్భంగా తల్లులతో అంగన్వాడీ టీచర్లు శమంత,శుభాషిణి పిల్లలకు ఏ టు జెడ్ వరకు అక్షర పరిచయాలు, ఆటలు,కథలు, సృజనాత్మకత,మంచి అలవాట్లు,భాష పరిచయం,ఇంగ్లీష్,తెలుగు,శాస్త్రీయ పరిజ్ఞానం,సాంస్కృతిక కార్యక్రమాలు స్కూల్ డే లో సంవత్సరం మొత్తం నిర్వహించినవి పిల్లలతో చేపించి తల్లులకు చూపించడం జరిగింది.అలాగే అంగన్వాడీ కేంద్రలకే పిల్లలను పంపించాలని కోరడమైనది.ఏప్రిల్ నెలలో జరిగే ఆన్యువల్ డే లో పిల్లలతో డ్యాన్సులు చెపించనైనది.పిల్లలకు మూడు నెలలకు ఒకసారి అసెస్మెంట్ కార్డ్ లలో పిల్లలు చేసిన యాక్టివిటీస్ మీద స్టార్స్ గుర్తించి వారికి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు సర్టిఫికెట్ ఇచ్చి పిల్లలను సంసిద్ధం చేయడం జరుగుతుందని టీచర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ కార్యదర్శి యెందల రాజేష్,కరోబారి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అద్వర్యములో బోదన్ పట్టణంలో ఎన్నికల ప్రచారం

నిజామాబాదు ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసన సభ్యులు మరియు మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం తుము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉర్దూ అకాడమి ఛైర్మన్ శ్రీ తాహెర్ బిన్ హందన్ . బోధన్ పట్టణం లోని 12వ వార్డు మరియు రాకాసిపేట్ పరిసర ప్రాంతాల్లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు తాహెర్ ని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాషా భాయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి కౌన్సిలర్లు దాము,శ్రీకాంత్ గౌడ్, డబ్బు, ఇమ్రాన్,పాల్, దొడ్ల రవీందర్ రెడ్డి, ప్రమోద్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘంలో రేపు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### భారత జాతీయవాదుల ఉద్యమం నేషనల్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని రేపు నిజామాబాద్ నగరంలో మున్నూరు కాపు కళ్యాణ మండపం(ప్రగతి నగర్ ) లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారత జాతీయ వాదుల ఉద్యమం నేషనల్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ ం, TSDF రాష్ట్ర కన్వీనర్ ప్రో వినాయక రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డిచ్పల్లి మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల నుండి ఈ దేశాన్ని పెట్టుబడిదారులైన ఆధాని,అంబానీలకు కట్టబెడుతున్నారని , హిందూ ముస్లిం మధ్య మతం పేరుతో రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఓడించలని ,రాజ్యాంగాన్ని రక్షించలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 27- 4- 2024 న జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో



బహిరంగ సభ నిర్వహింస్తున్నామని ఈ సభ ను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు జేపీ గంగాధర్ ,సాయినాథ్,దాసు పిడిఎసు నాయకులు జన్నారపు రాజేశ్వర్, ప్రిన్స్ , నవీద్ తదితరులు పాల్గొన్నారు.

# 28న జరిగే సిపిఎం విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

### - జిల్లా కార్యదర్శి రమేష్ బాబు.

నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:

. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ ఈనెల 28న జిల్లా పార్టీ కార్యాలయంలో మే 13న జరగబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి. ఇండియా కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించటానికి పార్టీ కార్యకర్తల జిల్లా విస్తృత సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జరుగుతున్న ఎన్నికల్లో ప్రజల్లో మత విద్వేషాలను రగల్చటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి పార్టీ నాయకులు హిందూ ,ముస్లింల మధ్య వైశ్యామ్యాలను పెంచటానికి తమ ప్రసంగాల్లో ప్రజలను రెచ్చగొడుతున్నారని తద్వారా రాజకీయ లబ్ధిని పొందాలని చూస్తున్నారని గత పది సంవత్సరాల కాలంలో తాము చేసిన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పెరుగుతున్న ధరలను అరికట్ట లేకపోయినందున ప్రజల జీవన





ప్రమాణాలు పడిపోతున్నాయని. దారిద్రం ప్రపంచంలోనే కిందికి నెట్టు వేయబడుతున్నారని ఉద్యోగం పెరుగుతుందని. ఉపాధి అవకాశాలు తగ్గిపోయి ప్రజా సంపద కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని నుండి ప్రజల దృష్టిని మరల్చటానికి బిజెపి చేస్తున్న కుయుక్తులను అడ్డుకోవాలని అందుకు సిపిఎం పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఎన్నికల్లో బిజెపి వైఖరిని ఎండగట్టడానికి సన్నద్ధం చేయటంలో భాగంగా ఈ విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు జిల్లా కమిటీ సభ్యులు వై గంగాధర్ పాల్గొన్నారు.

# కట్టుకున్న భర్తను హత్య చేసిన భార్య

నిజామాబాద్ అర్బన్
ప్రజా జ్యోతి ఏప్రిల్26:

కుటుంబ కలహాల కారణం తోకట్టుకున్న భర్తను భార్య హత్య చేసిన ఘటన నిజా మాబాద్ జిల్లాలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. వివరాల్లోకి వెళితే..నిజామా బాద్ జిల్లా మోపాల్ మండ లం కులాస్ పూర్ గ్రామానికి చెందిన సాయి రెడ్డిని (55) భార్య రాధా ఈరోజు హత్య చేసింది. నిద్రలో ఉన్న సాయిరెడ్డిని దిండుతో ఊపి రాడకుండా చేసి హత్య చేసినట్లు తెలిసింది. గత కొంతకాలంగా భార్యా భర్తల మధ్య కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోని భర్త వేధింపు ల నుంచి భరించలేకనే ఈ హత్యకు పాల్పడినట్లు మృతుని భార్య రాధా తెలిపినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని నిజా మాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్, మోపాల్ ఎస్సై గంగాధర్ లు పరిశీలిం చారు. సాయి రెడ్డి మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 29 న నిర్వహించే ఈఏపిసెట్ ఆన్లైన్ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి- ఎస్ఎఫ్ఐ





నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26:

భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ఈనెల 29 న మధ్యాహ్నం నిశిత డిగ్రీ కళాశాలలో ఈఏపీసెట్/ ఎంసెట్ నీట్ సిబిటి ఆన్లైన్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది. ఐబిటీ చుక్కా రామయ్య గారి ప్రోత్సాహంతో ఈ పరీక్షను రాష్ట్రమంతట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షలు విద్యార్థులలోని భయాన్ని పోగొట్టడం కోసం వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష ఈనెల 30న ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు కనబరిచిన వారికి బహుమతులు అందచేస్తామని అన్నారు. కాబట్టి ఆన్లైన్లో నిర్వహించే ఈఏపిసెట్ పరీక్షను అందరు రాయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ పరీక్ష రుసుము 100 రూపాయలు అని అన్నారు. ఆన్లైన్ పరీక్ష రాసే విద్యార్థులు ఈ నంబర్లకు (6302246641, 9966338910, 901093622) సాంప్రదించి ఎన్రోల్ మెంట్ చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు దినేష్, చిత్తు, రామ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని పీ జి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు ప్రశాంతం

తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్26:

తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధి అనుబంధ కళాశాలల పీ. జీ.పరీక్షలు నాల్గవ రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈరోజు జరిగిన ఎంబీఏ , ఎంసీఏ నాలుగవ సెమిస్టర్ మరియు ఐఎంబీఏ పదవ సెమిస్టర్ ఎల్.ఎల్.బి మరియు ఎల్.ఎల్.ఎమ్ ఒకటవ సెమిస్టర్ రెగ్యులర్ నాలుగో రోజు న పరీక్షలకు మొత్తం విద్యార్థులు సంఖ్య 355 కాగా హాజరైన విద్యార్థుల సంఖ్య 331 గైరాయిజరు అయిన వారి సంఖ్య 24 మంది విద్యార్థులు ప్రశాంతంగా జరిగాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

### క్షత గాత్రులను పరామర్శించిన నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి

నిజామాబాదు ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:

కమ్మర్ పల్లి మండలానికి చెందిన కుటుంబ సభ్యులు డీసీఎం వాహనంలో వర్ని మండలం వర్ని మండలం బడాపహాడ్ దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ సమీపంలోని కొత్తపేట్ క్రాస్ రోడ్డు వద్ద దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది ప్రమాదంలో ఇద్దరు అక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు.గాయపడ్డ వారిని నిజామాబాద్ లోని ప్రభుత్వ మరియు వివిధ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు, చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడం జరిగింది. జీవన్ రెడ్డి వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హమ్దాన్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశవ వేణు, కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ కవిత రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఉన్నారు.